కర్నూలు | నంద్యాల
వార్త
25 ఆగస్టు , 2022 గురువారం పేజీలు 4

# ప్రజల ఆశీర్వాదంతోనే మరింత సంక్షేమ అభివృద్ధి..

**- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**

నంద్యాల విద్య,ఆగష్టు 24,ప్రభాతవార్త: ప్రజల ఆశీర్వాదంతోనే మరింత సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని నందాయల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డు చాంద్ బడాలో కౌన్సిలర్ తమిమ్ ఆధ్వర్యంలో 30వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు యం.యల్.సి.ఇషాక్‌తో కలిసి నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సి.యం. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప తిరుగుతూ ప్రజలకు వివరించారు. వార్డులోని ప్రజలు చిన్న చిన్న సమస్యలను వివరించగాఆ ఎమ్మెల్యే వెంటనే స్పంధించి అధికారులతో మాట్లాడి పరిష్కారించారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ మరియు వాలెంటరీ ద్వారా పథకాలను అర్హులైన వారికి అంధించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లో కేవలం పచ్చ చొక్కాల వారికే దక్కేవని వైకాపా అధికారంలోకి వచ్చాక సామాజిక నా య్యయానికి అర్థం చెబుతు ఎస్సీ,ఎస్టీ, బీసి,మైనార్టీలకు తొలిమంత్రి వర్గంలో 58 శాతం, విస్తరణలో 70 శాతం మంత్రి పద వులు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలోనే ఒక రికార్డుగా



35 నెలలో ఏకంగా రూ.1.36 లక్షల కోట్లు కేవలం 25 పథకాల ద్వారా నేరుగా ప్రజలకు అందజేశారు.ఇలాంటి విషయాల్లో పోల్చడానికి అయినా ప్రతి పక్షాలకు గుండె ధేర్యం ఉందా అని అన్నారు. కార్యక్రమంలో మెన్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకటదాసు, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్‌షావలి, వైకాపా నాయకులు మూనిస్, రవికుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్సన్‌మెంబర్లుల తదితరులు పాల్గోన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ..
# తరలింపుపై ప్రత్యేక నిఘా..

**నందికొట్కూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త:**
రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరిని వదిలిపెట్టమని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం బ్రాహ్మణకొట్కూరు పోలీసే స్టేషన్ ఎస్పీ అకస్మిక తనిఖీలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిని అడిగి తెలుసుకొని కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సంధర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతు సాధారణ తనిఖీలలో బాగంగా రావడం జరిగిందని, అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణంలో వివిధ కేసులలో పట్టుబడిన ఉన ్న ద్విచక్రవాహానాలను, ఆల్విన్ లారీలను చూచి ఆర్టీఓ సంభంధిత అధికారులతో చర్చించి వాటిని రిలీజ్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు డియస్పీ శృతి, సి.ఐ.సుధాకర్‌రెడ్డి, ఎస్సై ఓబులేషు పాల్గొన్నారు.



దేశ ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను పండిస్తున్న రైతులకు మాత్రం ఆర్థాకలితో అలమటిస్తున్నారు. ప్రజల కడుపు నిండ తిండిని పెడుతున్న అన్నదాతకు వ్యవసాయ సాగు కష్టాలు తప్పడం లేదు. వ్యవసాయసాగు కోసం పెట్టుబడి కోసం చేసిన అప్పులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. సంవత్సర కాలంలో కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం కూడ అన్నదాతలకు గగనంగా మారింది. పెట్టిన పెట్టుబడులు రాక, చేసిన అప్పులు చెల్లించే మార్గం కనిపించక రైతన్నలు దిక్కులు చూస్తున్నారు. కాయకష్టం చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు లేక అప్పుల పాలై రైతన్నలు దిక్కులు చూస్తున్నారు. రైతులకు సాయంగా నిలవాల్సిన కూరగాయల సాగు కూడ కష్టసాధ్యంగా మారి గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటను బజారు పాలు చేస్తున్నారు. గతంలో సిరులు కురిపించిన టమోట నేడు రైతుల పాలిట యమపాశంగా మారింది. టమోటకు సరైన ధర రాక రైతులు కన్నీరెడుతున్నారు.

• వివరాలు 2లో



# నష్టాల బాటలో.. టమాట రైతు..!

- మార్కెట్‌లో తగ్గిన టమోట ధరలు
- బజారు పాలవుతున్న టమోట
- మార్కెట్‌లో దళారులదే రాజ్యం
- ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

ప్యాపిలి ప్రభాతవార్త :

# కర్నూలు జిల్లా అధ్యక్షుడిని..
# ఆదోని డివిజన్ నుండి ఎన్నుకోవాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 24,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి పదవిని ఆదోని డివిజన్ నుండి ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ నీలకంఠప్ప,ఎమ్మిగనూరు ఇంచార్జ లక్ష్మినారాయణరెడ్డి,మంత్రాలయం ఇంచార్జ బాబురావు,ఆలూరు ఇంచార్జ నాగరాజులు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. బుధవారం స్థానిక భీమాస్ హోటల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర గురించి చర్చించుకోవడం జరిగిందన్నారు. అలాగే స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి ఇప్పటిదాక ఆదోని డివిజన్ నుంచి కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి నోచుకోలేదని ఇప్పటికైనా కర్నూలు జిల్లా అధ్యక్ష పదవిని ఆదోని డివిజన్ కేంద్రంలో ఏ నియోజకవర్గం నుండి అయినా ఎన్నుకోవాలని అధిష్టానాన్ని కోరారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా అధ్యక్షుడు పదవిని తాత్కాలికంగా ఎన్నుకోవడం చేత ఈ నిర్ణయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ క్రాంతినాయుడు కొన్నిఅనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారని ఈ సమావేశంలో తన నిర్ణయాన్ని ఏకీభవిస్తూ ఫోన్ ద్వార మాట్లాడి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిలీప్ దోకా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు,దేవిశెట్టి వీరేష్ పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో నింధితుల అరెస్టు, రిమాండ్

**- రెండు ద్విచక్ర వాహనాలు, ఒకబొలెరో వాహనం స్వాధీనం : డిఎస్పీ వినోద్‌కుమార్**



**ఆస్పరి,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కైరుప్పుల గ్రామంలో ఏపిజిబి బ్యాంక్ వద్ద ఈ నెల 18,19 తేదీన అర్థరాత్రి 12గంటల సమయంలో 7మంది వ్యక్తులు ఒక పథకం ప్రకారం కాపుకాసి బొలెరో వాహనం ఆపి అందులో ఉన్న బిల్లేకల్లు గ్రామానికి చెందిన శెట్టి రాజశేఖర్,వెంకటేశ్వర్లను కొట్టి డబ్బులు,ఒక బొలెరో వాహనం ఎత్తుకెళ్లినట్లు కేసు నమోదు అయిందని డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ బిల్లేకల్లు గ్రామానికి చెందిన శెట్టి రాజశేఖర్,వంశీ వెంకటేశ్వర్లు ఒక పని నిమిత్తం ఎమ్మిగనూరుకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో డకాటి గ్రూపుకు చెందిన 7మందిని కైరుప్పుల గ్రామీణ బ్యాంకు సమీపంలో కాపుకాసి అర్థరాత్రి 12గంటల సమయంలో బొలెరోను ఆపి మేము సెబ్ పోలీసులమంటూ బెదిరించి వంశీ వెంకటేశ్వర్ల దగ్గర నుండి రూ.4,000లు నగదు,2సెల్‌ఫోన్లు తీసుకోవడం జరిగిందన్నారు. అంతటితో ఆగకుండ వారిని పత్తిపొలంలోకి తీసుకెళ్లి సెల్‌ఫోన్ ఫోన్ పే కోడ్ చెప్పాలని లేకపోతే చంపేస్తామని బెదిరించడంతో వారు భయపడి పాస్‌వర్డ్ చెప్పడంలో అందులో నుండి రూ.72వేలు ఇతర వ్యక్తులకు ట్రాన్స్‌ఫర్ చేసుకోవడం జరిగిందన్నారు. వెంకటేశ్వర్లను కూర్చోబెట్టి గోనెగండ్ల ఎస్ఐ వస్తారని,కర్ణాటక మద్యం ఎక్కడ దాచారో చెప్పాలని ఇష్టం వచ్చినట్లు కాళ్లు,చేతులతో కొట్టి వదిలి వెళ్లారని శెట్టి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 127/2022 యు/సెక్షన్ 395ఐసిపి మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు కేసు దర్యాప్తులో 24/8/2022న రాబడిన సమాచారం మేరకు దేవనకొండ క్రాస్ వద్ద డిఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్‌లు సిబ్బందితో కలిసి నింధితులైన ఎరుకల బసవరాజు, ఎరుకల మధు,దండు భాస్కర్,కురువ నాగార్జున, మారిబోయిన మోహన్‌కృష్ణలను అరెస్టు చేసినట్లు డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. వారి నుండి సెల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలను,బొలెరో వాహనాన్ని స్వాధీనం పరచుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.4లక్షల80వేలు ఉంటుందన్నారు. ఇంకా ఇద్దరు నింధితులు ఎరుకల శంకర్,బోయ సురేంద్రలు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మన్న,పోలీసులు అగస్టిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌమార బాలికలకు..
# ఆరోగ్యావగాహాన చాల అవసరం

**- జాయింట్ కలెక్టర్ మౌర్య**




**నంద్యాల,ఆగష్టు 24,ప్రబాతవార్త:**
కౌమార బాలికలకు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు సందేహాలు ఉంటాయని వాటిని నిపుణులు నివృత్తి చేసి సరైన సలహాలు ఇవ్వడం ద్వారా వారు విద మీద దృష్టి కేంద్రీకరించడానిః అవకాశం పెరుగుతుందని నంద్యాల జిల్లా జాఇంట్ కలెక్టర్ మౌర్య అన్నారు. బుధవారం నంద్యాల ఐఎంఎం అనుభంధ విభాగం మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో రామక్రిష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరింలో కౌమార బాలికల ఆరోగ్య అవగాహాన సదస్సు నిర్వహించారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్.నాగమణి అధ్యక్షతన జరిగిన సదస్సుకు జాయింట్ కలెక్టర్ ముఖ అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు పింక్ మిషన్ విభాగం ఇలాంటి సదస్సులు నిర్వహించడం అభినంధనీయమన్నారు. అనంతరం ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్.రవిక్రిష్ణ, మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్.నాగమణి, కార్యదర్శి డాక్టర్ సౌజన్య మాట్లాడుతు ఐఎంఎం అనుభంధ విబాగాలైన మహిళా విభాగం ఆధ్వర్యంలో వైద్య అవగాహాన సదస్సులు గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ య శిబిరాలు నిర్వహిస్తున్నామని భవిషత్తులో కూడా ఇలాంటి నిర్వహిస్తామన్నారు. సదస్సులో రక్తహీనత, పౌష్టికాహారం అంశంపై స్త్రీవ్యాధి నిపుణురాలు డాక్టర్.శిల్ప కౌమార బాలికల సాధారణ చర్మవ్యాదులపై డాక్టర్. సుష్మకౌమార బాలికల మానసిక సమస్యలు వాటిని ఎదుర్కోనే విధానాలపై మానిసక వ్యాధి నిపుణురాలు అరిఫాబాను విద్యార్థినీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జప్రుల్లా, ఐఎంఎం నంద్యాల అధయక్ష కార్యదర్శిలు డా.అనిల్‌కుమార్, డా.చంద్రశేఖర్, మహిళా విభాగం అధయక్ష కార్యదర్శిలు డా.నర్మద, డా.వసుధ,ఐఎంఎం నంద్యాల మెడికల్ స్పెషాలిటీస్ విభాగం కార్యదర్శి డాక్టర్.హారిత, డా.నెరవాటి అరుణ, డా.ధనలక్ష్మి, డా.శశికిరణ్, డా.మాధవి, డా.జాసిమన్, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళాశాల ఐఎంఎం తరుపున వైద్యులను జాయింట్ కలెక్టర్‌ను రామక్రిష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు.

# జగనన్న పాలన చూసి వైకాపాలోకి చేరికలు

**- నేలకోసిగిలో టిడిపి కుటుంబాలు వైకాపా తీర్థం**

**కోసిగి,ఆగస్టు 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి వైఎస్ఆర్ పార్టీలోకి చేరుతున్నారని ఎంఎల్‌ఏ,వైకాపా జిల్లా అధ్యక్షులు బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిదిలోని నేలకోసిగి గ్రామంలో సర్పంచ్ పశువుల హనుమంతమ్మ,మండల ఇంఛార్జ్ మురళి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలోకి చేరారు.ఎంఎల్‌ఏ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అన ంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రానున్నది జగన్ ప్రభుత్వమే అని ఈ విషయాన్ని జాతీయ సర్వేలు సైతం ఘంటాపథంగా చెబుతున్నా యన్నారు.అయితే చంద్రబాబు నాయుడు,పవన్‌కళ్యాణ్ ఈ సర్వేలను జీర్ణించుకోలేక పోతున్నారని మళ్ళీ రెండోసారి ప్రజలు జగనన్నకు పట్టాభిషేకం కట్టుతారని తెలిపారు. పార్టీలోకి చేరిన కురువ రామన్న,సోమప్ప, అయ్యలప్ప,మల్లికార్జున, పెద్దలింగప్ప, చిన్న లింగప్ప,మహాలింగప్ప జగనన సంక్షేమ పథకాలు అమలు తీరును చూసి టిడిపిని వదిలి తాము వైకాపాలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశ ఈరన్న,బెట్టన్నగౌడ్,మహంతేష్‌స్వామి,జగదీష్‌స్వామి,పశువుల లక్ష్మణ్ణ, మాణిక్య రాజు, నాడుగేని నాగరాజు,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు వైసిపి ప్రభుత్వంపై నమ్మకం పోయింది

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**

చిప్పగిరి,ఆగస్టు 24,ప్రభాతవార్త
రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వంపై నమ్మకం పోయిందని టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండలంలోని బంటనహాలు గ్రామంలో వినాయక,సుంకులమ్మ,ఆంజనేయ స్వామిల విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్థంభం ఏర్పాటు కార్యక్రమానికి కోట్ల సుజాతమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆమెకు గ్రామ సర్పంచ్ సుశీలమ్మ ఆద్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న టిడిపి కార్యకర్తల ఇళ్లకు వెళ్లి అందరిని పలకరించి భరోసా ఇచ్చారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ 2024ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని సిఎం జగన్ తన ప్రభుత్వ ఎమ్మెల్యేలపై సర్వేలు చేయించారని 75మంది ఎమ్మెల్యేలపై వేటు వేసే అవకాశం ఉందని అందుకే వారు భయపడి అక్కడక్కడ అదనపు ఇంచార్జీలను ఏర్పాటు చేసుకున్నట్లు



తెలిసిందన్నారు. కానీ 2024ఎన్నికల్లో ప్రజలు టిడిపి పార్టీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మాజీ జడ్‌పిటిసి మీనాక్షినాయుడు,మండల కన్వినర్ షేక్షావలి ,ఆలూరు టిడిపి కన్వినర్ అశోక్ యాదవ్,మండల నాయకులు తిమ్మయ్య, సురేష్, రఘుప్రసాద్‌రెడ్డి, బెల్డోన గోవిందు,ఏరూరు మహేష్,ఏరూరు హరి, రామాంజనేయులు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకుందాం..



**ఆదోని,ఆగస్టు 24,ప్రభాతవార్త :**
ఈనెల 31వ తేదీన గణేష్ పండుగను,సెప్టెంబరు 4వ తేదీన నిమజ్జనం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆర్డీఓ రామకృష్ణారెడ్డి,డిఎస్పీ వినోద్‌కుమార్‌లు అన్నిశాఖల అధికారులకు,గణేష్ ఉత్సవ కమిటీకి సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈసందర్బంగాఆర్డీఓ మాట్లా డుతూ గత రెండేళ్లుగా కరోనా దశలో గణేష్ పండుగను సరిగ్గా జరుపుకోలేకపోయామని కానీ ఈ ఏడాది ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆంక్షలు లేకున్నందున అందరు పండుగను శాంతియుతంగా జరుపుకోవాల న్నారు. సానిటేషన్,విద్యుత్ అంత రాయం కలగకుండ ఎలక్ట్రిసిటీ వారు చూసుకో వాలని, ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ క్యాం పులు ఏర్పాటు చేయాలని,ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు వినాయక ఘాట్ దగ్గర నీరు తక్కువ కాకుండ చూసుకోవాలన్నారు.అలాగే భక్తులకు తాగునీరు, వాటర్ ప్యాకెట్లు అందచేయాలని ఫైర్ అధికారులు అందుబాటులో ఉండాలని,గుంతలు పడ్డరోడ్డులు ఆర్‌అండ్‌బి అధికారులు పూడ్చాల న్నారు. రెవెన్యూ వారు ప్రతి వీధిలో అందుబాటులో ఉండాలని, ఎక్సైజ్ వారు నిమజ్జనం రోజున ఎక్కడ మద్యం అమ్మకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రక్షణ శాఖ పోలీసులు ఎటువంటి చిన్నచిన్న గొడవలు కూడ జరగనీయకుండ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం లో విగ్రహాల దగ్గర భక్తి పాటలు పెట్టాలని, 75సం॥ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి గీతాలు కూడ ప్రతి వినాయకుడి దగ్గర పాటలు పెట్టాలని అర్థరాత్రి వరకు పాటలు పెట్టి నివాసేతర ప్రజలను ఇబ్బందులకు గురి చేయ కూడదన్నారు.ముఖ్యంగా డిజెకు రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి పర్మిషన్‌లేదని అందరు గమనించి సహకరించాలన్నారు. మున్సిపల్ కమీషనర్ రఘునాద రెడ్డి, తహాశీల్దార్, ఎంపిడిఓ గీతావాణి,ఎంవిఐ సిసిరా దీప్తి,ఏడి పురుషోత్తం,సిఐలు,వివిధ శాఖల అధికారులు, గణేష్‌ఉత్సవ కమిటీ సభ్యులు యగ్గటి ప్రతాప్‌స్వామి,విట్టారమేష్,కునిగిరి నీలకంఠ, శ్రీనివాస్‌రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, నాగరాజుగౌడ్, దిలీప్‌దోక తదితరులు పాల్గొన్నారు.

# నష్టాల బాటలో టమోట రైతు

**(మొదటి పేజీ తరువాయి)** ప్యాపిలి మండలంలోని గ్రామాలలో రైతులు టమోట పంటను అధికంగా సాగు చేశారు. పండించిన టమోటను విక్రయించడం కోసం ప్యాపిలి టమోట మార్కెట్‌కు తరలించారు. అయితే మార్కెట్‌లోని వ్యాపారులు బాక్స్ టమోటకు ఎనిమిది రూపాయలకు కోనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. దీనితో గ్రామాల నుండి మార్కెట్‌కు టమోటను తరలించడానికి అయిన ఖర్చులు కూడ రాకపోవడంతో మార్కెట్‌లో టమోటను పారవేశారు. మార్కెట్‌లో పారవేసిన టమోట పశువులకు ఆహారంగా మారింది. అహర్నిషలు శ్రమించి సాగు చేసి పండించిన టమోటను పారవేయడం అన్నదాతలు కంట కన్నీరు వచ్చింది. టమోట మార్కెట్‌లో దళారులదే రాజ్యం.. వారు నిర్ణయించిందే ధర అని రైతులు వాపోతున్నారు. గతంలో ఆకాశాన్ని అంటి రైతులకు సిరులు కురిపించిన టమోట నేడు అన్నదాతల పాలిట యమపాశంగా మారింది.

**శాపంగా మారుతున్న వర్షాభావ పరిస్థితులు:** ఒకవైపు టమోటకు గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటను బజారు పాలు చేస్తున్న రైతులకు మరోవైపు వర్షాభావ పరిస్థితులు శాపంగా మారుతున్నాయి. ఆగస్టు నెల ప్రారంభంలో సమృద్ధిగా కురిసిన వానలకు ఉప్పొంగిన అన్నదాతలు విత్తునాటారు. విత్తులు వేసిన తరువాత అవసరమైన వర్షాలు రాక దిక్కులు చూస్తున్నారు. వేలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టి సాగు చేసిన టమోట రైతుల నెత్తిన అప్పుల భారాన్ని పెట్టగా, ఆశలు పెట్టుకున్న పంటలను అవసరమైన వానలు ముఖం చాటేయడంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో కర్షకులు కోట్టుమిట్టాడుతున్నారు. ప్రత్యామ్నయ పంటల సాగు చేయడానికి కూడ పెట్టుబడులు లేక దిక్కులు చూస్తున్నారు. వర్షాభావం వల్ల నష్టపోయిన అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

**రైతులకు కష్టాలు: లక్ష్మణరావు, రైతు, హెచ్ఆర్.పల్లి**

పంట సాగు చేసిన రైతులకు కష్టాలేనని హెచ్ఆర్.పల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మణరావు తెలిపారు. అప్పులు చేసిన టమోటను సాగు చేశామని, పండించిన టమోటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో ధళారులు రైతుల రక్తాన్ని జలగల్లా పీల్చుసు_న్నారని పేర్కొన్నారు. రైతుల కష్టాలను పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. టమోట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## లాకర్లలోకి చేరిన వర్షపునీరు..!


**– తడిసి ముద్దయిన న్యాయవాదుల కేసు ఫైల్స్**





**ఆదోని, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మంగళవారం కురిసిన వర్షానికి పట్టణంలోని బార్‌అసోసియేషన్ కార్యాలయంలోకి నీరు చేరి చెరువును తలపించింది. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఉన్న న్యాయవాదుల లాకర్లలోకి నీరు చేరగా బుధవారం ఉదయం కొంతమంది న్యాయవాదులు లాకర్లు తెరిచి చూడగా వారి కేసులకు సంబంధించిన ఫైల్స్, కోర్టు, గౌను తడిసి ముద్దయ్యాయి. పేరుకు మాత్రమే ఆదోని రెండవ ముంబాయి అని 150ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే నీరు చేరిందని అదే భారీవర్షం వచ్చిఉంటే పరిస్థితి ఇంకెంత ఘోరంగా ఉండేదో ఇట్టే అర్థమవుతుందని వీరన్ననాయుడు మండిపడ్డారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో వర్షపునీరు చేరడంతో తనకు కేసులకు సంబంధించిన ముఖ్యమైన డాక్యుమెంట్స్, ఫైల్స్ పూర్తిగా తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తనతో పాటు మరికొంతమంది న్యాయవాదుల ఫైల్స్ కూడ వర్షపునీటికి తడిసిపోవడంతో తీవ్రంగా నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణ అభివృద్ధి పాటుపడాలని ఆయన కోరారు. ఇదిలావుండగా కేసుకట్టలు తడిసిపోవడంతో బుధవారం రోజు ఉన్న కేసులు నడిపేందుకు కేసు కట్టలు(ఫైల్స్) దొరకక కొంతమంది న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## నూతన డీఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ



**పత్తికొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** పత్తికొండ నూతన డీఎస్పీగా ఏ.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాను ఏర్పాటు చేయడంతో పత్తికొండ సబ్ డివిజన్‌గా ఏర్పడింది. దీంతో ప్రభు త్వం డీఎస్పీ కార్యాలయంతోపాటు డీఎస్పీని కేటా యించడం జరిగింది. అయితే ఇంతవరకు పత్తికొండ డివిజన్‌కు డీఎస్పీగా ఆదోని డీఎస్పీ వినోద్‌కుమార్ ఇన్‌చార్జ్ డీఎస్పీగా విధులు నిర్వర్తించడం జరిగింది. కాగా పత్తికొండ సబ్ డివిజన్ డీఎస్పీగా ఏ.శ్రీనివాసులను ప్రభుత్వం నియమించింది. దీంతో కర్నూలు సీసీఎల్ నుంచి శ్రీనివాసులు పత్తికొండ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## 'తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - జడ్పీచైర్మేన్'



**కొలిమిగుండ్ల, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండలంలోని బి.ఉప్పలూరు, నాగిశెట్టిపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం మండల వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్యలతో కలిసి అయా గ్రామాల్లో పర్యటించారు. జల జీవన్ మిషన్ కింద కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అయా గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు జడ్పీచైర్మేన్ తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారులు, పొలం రస్తాలను సైతం అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో టిఎన్ఎస్ఎఫ్ నూతన కమిటీ

**హొళగుంద, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా నాగరాజు, మల్లికార్జున, మండల సహాయ కార్యదర్శిగా సురేష్‌శెట్టిలను ఎన్నుకున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ తాలుక సభ్యుడు వెంకటేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో ఇంటర్మిడియట్ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వీరితో పాటు కాలేజీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాలేజీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీహరి, నందినితో పాటుసభ్యులను, గర్ల్ స్ కమిటీ సభ్యులు లక్ష్మి, మౌనిక, ముంతాజ్, ఐశ్వర్య, గౌరమ్మ, అమీర్, లక్ష్మన్న, అజయ్‌కుమార్, శశికుమార్‌తో పాటు మరో 18మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి



**పత్తికొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అదనపు మలేరియా అధికారి చంద్రశేఖర్, డాక్టర్ అరుణ్, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో గ్రామంలో పర్యటించి జ్వరం కేసులను గుర్తించి చికిత్స చేయడం జరిగింది. లార్వా స్ప్రే మరియు పెరిత్రం స్ప్రే గ్రామంలో ఇంటింటికి చేయించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రవీణ అధ్యక్షతన జరిగిన సభలో గ్రామప్రజలనుద్దేశించి అదనపు జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఫ్రైడే, డ్రైడే పాటించాలని అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ రామకృష్ణ, సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, వెంకటరామయ్య, పిసి మాడ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముప్పైఏళ్లు వైసిపినే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది

**– చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి**



**చిప్పగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్టంలో తమ ప్రభుత్వ పాలన బాగుందని కనుక ఇంకా ముప్పైఏళ్లు జగనన్న ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జడ్‌పిటిసి విరుపాక్షి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బంటనహాలు గ్రామంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్టంలో జగనన్న పరిపాలన బాగుందని ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని కావున రాష్టంలో సంక్షేమ పథకాల యుగం నడుస్తుందని చెప్పారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడ తమ పరిపాలన గూర్చి ప్రతి గడపకు వెళ్లి ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించలేదని కానీ తమ ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వార నాయకులు నేరుగా ఓటరు దగ్గరికి వెళ్లి తమ ప్రభుత్వంపై అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసిపి మండల కన్వినర్ ఓబులేష్, మాజీ వైసిపి కో కన్వినర్ లోక్‌నాథ్, వైసిపి సీనియర్ నాయకుడు నాగప్ప, నాయకులు రామచంద్ర, జ్ఞానచంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24, ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్ర స్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ నందు ఆధార్ సెంటర్ ఏర్పాటు



**హాలహర్వి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాఠశాలలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని పంచాయతీ సెక్రటరీ వీరన్న తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల నందు విద్యార్థుల ఆధార్ అప్‌డేట్, ఆధార్ అడ్రస్, పేరు మార్పిడి చేయడానికి ఆధార్‌కి సంబంధించిన అన్నింటినీ మార్చడానికి ఆధార్ సెంటర్‌ను రెండ్రోజులు పాఠశాలలో ఏర్పాటు చేశామని కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంరక్షణ శాఖ అధికారిణి లావణ్య, డిజిటల్ అసిస్టెంట్ శ్రీవాణి, గ్రామ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల కన్నా.. అన్నదానం మిన్న..!

**– అల్లాబకాష్ స్వామి**

**చిప్పగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అనే సామెత అందరికి తెలిసిందే. అయితే బంటనహాలు గ్రామానికి చెందిన అల్లాబకాష్ స్వామి ముస్లిం మత పెద్ద అయి ఉండి హిందూ దేవాలయాలకు తనవంతుగా సహాయ, సహకారాలు అందించి తన దాతృత్వ గుణాన్ని చాటుకున్నందుకు, గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుంకులమ్మ, ఆంజనేయస్వామిల విగ్రహ ప్రతిష ్ట, ధ్వజస్థంభ పునర్నిర్మాణంకు తనవంతుగా రూ.2,00,116లు అందచేస్తూ బుధవారం వచ్చిన భక్తులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు గ్రామంలోని దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తన దాతృత్వానికి నిదర్శనం అని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అల్లాబకాష్ స్వామి కుటుంబ సభ్యులపై దేవుని ఆశీస్సులు మెండుగా ఉండి చల్లగా చూడాలని గ్రామస్తులు ఆశీర్వదిస్తునా న్నరు. ఏదిఏమైనా ముస్లిం మతానికి చెందిన స్వామి హిందూ దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందించడం నిజంగా దాతృత్వ గుణం అన్నారు.

## 3 రెడియల్ క్రస్ట్‌గేట్లతో సాగర్‌కు నీటివిడుదల



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24, ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వాయర్‌కు మరోమారు వరద ప్రవాహం పుంజుకోవడంతో జలశయం ఇంజనీర్లు వచ్చిచేరుతున్న వరద నీటిని అంచన వేస్తు ఎట్టకేలకు శ్రీశైలం డ్యాం 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తు మేరకు తెరచి స్పిల్‌వే గుండా 83,949 క్యూసెక్యుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. కాగా రిజర్వాయర్ గేట్లను తెరవడంతో కృష్ణమ్మ పరుగులిడుతుంది. వరద నీటితో జలశయం తొనికిసులాడుతుంది. ఈ నేపద్యాంలోన శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 69,088 క్యూసెక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 40,096 క్యూసెక్యుల నీరు, సుంకేసుల నుండి 17,244 క్యూసెక్యుల నీరు, మొత్తం 1,26,428 క్యూసెక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్ బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3637 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్టాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్–కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,135 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

## ట్రావెల్స్‌లో సీపీఎస్ ఉద్యోగులు.. బుక్ చేస్తే సమాచారం ఇవ్వండి



**ఆదోనిటౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త ;** సీపీఎస్ ఉద్యోగుల పిలుపు మేరకు ఈనెల 31వ తేదీన ఛలో విజయవాడలో సీఎం ఇంటిని ముట్టడించేందుకు వెళ్తున్న సీపీఎస్ ఉద్యోగులు ట్రావెల్స్‌లో బుక్ చేస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని డీయస్పీ వినోద్‌కుమార్ సూచించారు. బుధవరంస్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రైల్వే, ఆర్టీసీ మేనేజర్‌లు, ప్రయివేట్ ట్రావెల్స్ యజమానులు, డ్రైవర్‌లకు, మహిళా పోలీసులతో ఛలో విజయవాడ సీపీఎస్ రద్దు విషయంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ ఛలో విజయవాడకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని, అయినా కూడా సబ్ డివిజన్ నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పలు విధాలుగా వెళ్లేందుకు ఉత్సా హం చూపిస్తుంటారని, అందులో భాగంగా ప్రయివేట్ ట్రావెల్స్‌లో గానీ, బస్, రైల్‌లో గానీ టికెట్లు బుక్ చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ ట్రావెల్స్‌లో తెలిసి తెలియకుండా బుక్ చేసుకుని వెళ్లే వారిఐ సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి తమ వద్ద ఫోటోలు అన్నీ ఉన్నాయని, కెమెరాలో బంధించామని, ఎక్కడైనా తనిఖీలో పట్టుబడితే ట్రావెల్స్‌పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఛలో విజయవాడ అనుమతి లేనందున ఉద్యోగులు ఆక్షేత్రం, ఈ క్షేత్రమంటూ నేటి నుంచి బయలుదేరేందుకు సిద్ధమవుతున్నారని, ట్రావెల్స్‌లో బుక్ చేస్తే తమకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఐలు విక్రమ్‌సింహా, గుణశేఖర్, చంద్రబాబు, పార్థసారథి, మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు



**బనగానపల్లెరూరల్, ఆగస్టు24, ప్రభాతవార్త:** గొర్రెలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాపించాలని బనగానపల్లె ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారాం సూచించారు. బుధవారం పట్టణంలోని గొర్రెలు మరియు మేకలకు నట్టలనివారణ మందులు తాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల పరిధిలో ఉన్న గొర్రెలు, మేకలకు మొదటి విడత సామూహిక అంతర పరాన్న జీవుల నివారణ మందు తాపించడం జరుగుతుందన్నారు. గొర్రెలు, మేకలతో బాహ్య పరాన్న జీవులైన ఏలికపాములు, బద్దెపురుగులు, కార్జపు జలగలు, పొట్ట జలగలు ఏర్పడడం వల్ల జీవాలు బలహీనపడతాయన్నారు. సరైన సమయానికి మందు తాగించకుంటే జీవాలు మరణిస్తాయన్నారు. వాటి నివారణకు ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రెండు పర్యాయాలు నట్టలనివారణ మందును ఉచితంగా పంపిణీ చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. పశువైద్యులు బ్రహ్మానందరెడ్డి, చిన్నబాబు, శ్రీకాంత్‌రెడ్డి, రామ్‌కుమార్‌రెడ్డి, ముక్తియార్, నాయక్, రాఘవేంద్రారెడ్డి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ఖురేసా పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్

**ఎమ్మిగనూరు ఆగష్టు24 ప్రభాతవార్త:** వినాయక చవితి సంధర్భంగా మునిసిపల్ ఓపెన్ థియేటర్ నందు రాష్ట్ర స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రాజ్ మెమోరియల్ స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహకులు కౌలన్న, రఘు, జాన్, కిరణ్, ప్రభాకర్, రాఘన్న, మోషన్న, చికెన్ బాష, మహేష్, శివకుమారులు తెలిపారు. ఆగష్టు 28 నుండి 30వ తేది వరకు ఈ రాష్ట్ర స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డబుల్స్ నందు గెలుపోందిన వారికి మొదటి బహుమతి రూ. 15,000, రెండవ బహుమతి రూ.7,500, మూడవ బహుమతి రూ.5000, సింగల్స్ నందు గెలుపోందిన వారికి మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.6000, మూడవ బహుమతి రూ.3500 అందచేయడం జరుగుతుందన్నారు. ఫైనల్ ప్రత్యేక బహుమతులు డబుల్స్ వైట్ ఫినిషింగ్ రూ.516, సింగల్స్ వైట్ ఫినిషింగ్ రూ.516, అదేవిధంగా ఎంట్రీ ఫీజులు సింగల్స్ రూ.400, డబుల్‌స రూ.700 రుసుమును 27వ తేది లోపల తమ పేర్లను నమోదు చేసుకొవాలని తెలిపారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తున్న డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకొవాలి

**ఎమ్మిగనూరు ఆగష్టు24 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న మాచాని గంగప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణిల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకొవాలని కోరుతూ పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రబాబు అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేద బడుగు, బలహీన వర్గాల గర్భిణిలు కాన్పుల కోసం ఎక్కువగా రావడం జరుగుతుందని, కానీ డ్యూటీ డాక్టర్ల గర్భిణిల విషయంలో అశ్రద్ద వహిస్తూ మధ్యలోనే కాన్పులు చెయ్యకుండా వదిలేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు పేద గర్భిణీలు కాన్పుకోసం వస్తే డ్యూటీ డాక్టర్లు కాన్పు చెయ్యకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని..అంతేకాకుండ కాన్పు చెయ్యకుండా చేసి మధ్యలోనే వదిలేసి, ఇప్పుడు సిజరియన్ చేయను అని చెప్పి వెళ్లిపోవడం జరిగిందని, ఆ గర్భిణి దిక్కుతోచని పరిస్థితిలో ఏమి చెయ్యలేక పట్టణంలో ఉన్న ప్రైవేట్ నర్సి ంగ్ హో ం కు వెళ్లి వేల రూపాయలు ధారపోసి కాన్పు చేయించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ హాస్పిటల్ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పోతుందని, అలాంటప్పుడు పేద గర్భిణిలు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యంపై నమ్మకం లేక ప్రైవేట్ నర్సి ంగ్ హో ంలకు వెళ్లి గర్భిణీలు కడుపులు కోయించుకొని వేలాధి రూపాయలు ఖర్చులు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీల విషయంలో డ్యూటీ డాక్టర్లు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం, కాన్పులు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 16 వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని, హస్పటల్లో రోగులకు సరైన సదుపాయాలు కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు నరసింహా రెడ్డి, అఖిల్, వీరేంద్ర, దశరథ్, రామలింగ, దస్తగిరి, లక్ష్మణ్, గోపి, బషీర్ తదితరులు పాల్గోన్నారు.



## పార్లపల్లెలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**బండిఆత్మకూరు, ఆగస్టు24, ప్రభాతవార్త :** మండలంలోని పార్లపల్లె గ్రామంలో సర్పంచ్ షేక్ షబ్బిర్ అహమ్మద్ అధ్వర్యంలో గ్రామంలోని విధుల వెంట, డ్రైనేజి కాల్వల వెంట పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని సర్పంచ్ షేక్ షబ్బిర్ అహమ్మద్ తెలిపారు.గ్రామంలో విధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికినీరు పారకుండా తగిన జాగ్రత్తలు తీసకునే విధంగా కాలనీ వాసులకు పలు సూచనలు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వై రామలింగేశ్వర్‌రెడ్డి, పంచాయితీ సెక్రటరీ వెంకటరాముడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అర్.లింగందిన్నెల్లో గడ గడపకు ప్రభుత్వం

**కోవెలకుంట్ల,అగస్టు 24,ప్రభాతవార్త :** నేటి నుండి సంజామల మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమమును యంయల్ఎ కాటసానిరామిరెడ్డి నిర్వహిస్తారని యంపిడిఓ విజయకుమారరెడ్డి చెప్పారు.అందులో బాగంగా 25వ తేది గురువారము మండలంలోని లింగందిన్నె గ్రామంల నిర్వహిస్తారని చెప్పారు. అలాగే 26వ తేది అక్కంపల్లె గ్రామంలో గడప గడపకు మనప ప్రభుత్వం కార్యక్రమములో యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. అక్కడ అ రెండు గ్రామాలకు నేటి వరకు ప్రభుత్వం చేపట్టిన వివిద సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంకా ఏమి కావాల్లో వారి ద్వారా శాసనసభ్యులు తెలుసుకుంటారని చెప్పారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి యేడాది జైలు



**ఆదోనిలీగల్, ఆగస్టు24, ప్రభాత వార్త ;** ఓ మహిళ గొంతులోని బంగారు గొలుసును దొంగలించుకుని పరారైన ముద్దాయికి నేరం రుజువైనందున బుధవారం ఆదోని 2వ అదనపు జడ్జి వి.వెంకటలక్ష్మి ఒక సంవత్సరం జైలుశిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ (కోర్టు మానటరింగ్ ఏఎస్ఐ) నరసింహులు తెలిపిన వివరాల మేరకు 2019 సంవత్సరం సెప్టెంబర్ 12వ తేదీన ఆదోని మంలం సంతెకూడ్లూరు గ్రామానికి చెందిన బారికి దుర్గమ్మ మధ్యాహ్నం 3 గంటల సమయంలో తమ గొర్రెలకు గడ్డి తీసుకొస్తుండగా కాపుకాచి పెద్దకడబూరు మండలంలోని కమ్మలదిన్నె గ్రామానికి చెందిన బోయ కర్మయ్యగారి మహేష్ ఆ మహిళను తోసివేసి ఆమె గొంతులో ఉన్న బంగారు గొలుసును దొంగలించుకుని వెళ్లాడు. బాధితురాలు ఇస్వీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. క్రైమ్ నం. 101/2019 యూ/ఎస్ 382 ఐపీసీను కోర్టు పీపీ సంగీత వాదించారు. నేరం రుజువైనందున ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు.

## కనబడుట లేదు..!



జెన్న రజిని (ఫైల్‌ఫోటో)

**ఆదోని రూరల్,ఆగస్టు 24,ప్రభాతవార్త :** ఆదోని రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న అరెకల్ గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో బూదేడు గ్రామం గార్లదిన్నె మండలం అనం తపురం జిల్లా నివాసి అయిన జెన్న నాగభూషణం కూతురు జెన్న రజిని ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి చదువు తుంది. ఈ అమ్మాయి కనబడటం లేదని ఈ అమ్మాయి ఆచూకీ తెలిసినచో ఆదోని రూరల్ సిఐ 9121101138,ఎస్ఐ 9121101139లకు తెలియజేయాలన్నారు.

## ఘనంగా ధ్వజస్థంభం ప్రతిష్ట



**మద్దికెర,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాలగర్బంలో కలిసిన గ్రామమైన రామకృష్ణాపురంలో బుధవారం ఆంజనేయస్వామి ధ్వజస్థభం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎం అగ్రహారం,యడవలి గ్రామాల మధ్యలో అడవిలో ఉన్న రామకృష్ణాపురంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విగ్రహానికి తొడుగు ఏర్పాటు చేసిన అనంతరం వేలాదిమంది భక్తాదుల మద్య ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు,ప్రజలు,భక్తాదులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి దేవస్థాన సంప్రోక్షణ,గ్రామదేవత ప్రతిష్ట

**ఆదోని రూరల్,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనబావి గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము పున:నిర్మాణం అనంతరం సంప్రోక్షణ మరియు గ్రామదేవత(బొడ్డురాయి) ప్రతిష్ట కార్యక్రమం రెండోరోజు వైభవంగా నిర్వహిస్తున్నారు. నేడు వేకువజామున ప్రతిష్ట కార్యక్రమం అనంతరం ప్రాణప్రతిష్ట,కక్షజ్వాల,నేత్రోన్మీలము,కూష్మాండ బలి,గోముఖ దర్శనం,పూర్ణా హుతి,కలశ జలమార్జన,వేదాశీర్వచనము, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గోనబావి గ్రామపెద్దలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు అన్నియు రాష్ట్ర అర్చకపురోహిత అధ్యక్షులు వెల్లాల మధుసూదనశర్మ ఆచార్యత్వమున జరుగునని తెలిపారు. ఈ పూజల్లో ఋత్విక్కులు వెల్లాల రవికిరణ్,గరుడాద్రి సాయిశర్మ,పవన్ కుమార్,ధనుస్వామిలు పాల్గొన్నారు.



## పాఠశాలల నూతన తరగతి గదులు ప్రారంభం

### - కలెక్టర్ ఎమ్మెల్యే మేయర్...

**కల్లూరు, ఆగష్టు, 24, ప్రభాతవార్త :** కల్లూరు మండల పరిధిలోని మనబడి నాడు నేడు ఫేజ్ 1నాబార్డ్ నిధులతో కల్లూరు అర్బన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు తరగతి గదులు ప్రహరిగోడ మరుగుదోడ్లు చల్లని త్రాగునీరు,ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కోటేశ్వర్ రావు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు నగర మేయర్ బివై రామయ్య హాజరై ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చాలా మంచి ప్రాధాన్యత ఇస్తున్నారు.పిల్లలకు కావాల్సి న బుక్స్ యూనిఫామ్ మధ్యాహ్న భోజనం మంచి వసతి అలాగే ఇంగ్లీషు మీడియం ఇలా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుపడూ చూడని వినూత్న కార్యక్రమాలు చేపట్టారు.వీటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు.ముఖ్యమంత్రి కార్పొరేట్ స్కూళ్లలో ఇంతకుముందు మనం చూస్తున్నట్టు నో అడ్మిషన్ బోర్డ్స్ ఇప్పుడు మన ప్రభుత్వం పాఠశాలల్లో చూస్తున్నాం అంటే అర్థం చేసుకోవచ్చుఎంత పోటీ నెలకొంది విద్యార్థుల చేరికల్లో అని విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మనమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలపాలి.ఆయనకు అండగా నిలబడాలి అన్నారు.ప్రతి ఒక్కరూ వారి పిల్లలను బడికి పంపించి చదివించాలని అప్పుపడు వారి జీవన శైలి వారి కుటుంబ స్థితిగతులు మారుతాయని అన్నారు.మనం ఒక పాఠశాలను ప్రారంభిస్తే ఒక జైలు ను మూసివేసినట్టే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రంగారెడ్డి కల్లూరు విద్యాధికారి శ్రీనివాసులు ఆయా వార్డుల కార్పొరేటర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మత్తు పదార్థాల నుండి యువతను కాపాడాలి



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న డిఎస్పీ వినోద్‌కుమార్

**ఆస్పరి,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకోవాల్సి న భాద్యత అందరిపై ఉందని అందరు కలిసి మత్తు పదార్థాల నియంత్రణకు ఉద్యమించాలని డిఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హలో యువత..మేలుకో.. మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకోవాలని యువతకి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని మత్తు పదార్థాల నివారణకు అందరు కలిసి ఉద్యమించాలని ప్రజాసంఘాలు. స్వచ్ఛంధ సంస్థలు,ప్రభుత్వ రంగ సంస్థలు,విద్యాసంస్థల యాజమాన్యాలు సమాజహితం కోరే ప్రతిఒక్కరు మత్తుపదార్థాల నియంత్రణకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వైపు నుండి ఏ రకమైనటువంటి చర్యలు చేపట్టడానికైనా సిద్దంగా ఉన్నామని యువత ధైర్యంగా మత్తు పదార్థాల నివారణ కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆద్వర్యంలో ప్రచురించిన హలో యువత మేలుకో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ వరప్రసాద్,ఏఐవైఎఫ్ జిలలా్ల కార్యదర్శి కారుమంచి,మండల అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మన్న,రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగప్ప,మండల నాయకులు దస్తగిరి,ఇస్మాయిల్, హరి,దస్తగిరి,రామాంజనేయులు,ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యవర్గ సభ్యులు యువరాజు, మండల కార్యదర్శి ఈశ్వర్,ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లు ఏమైనా వైసిపి కార్యకర్తలా ?



టి.డి.పి. మైనార్టీ నాయకులు

**నంద్యాల,ఆగష్ట 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి జిల్లాలో ఉన్న కలెక్టర్లు ప్రతి నియోజకవర్గంలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార క్రమంలో తిరగాలి అనడం వారిని కూడ జగన్ వైసిపి కార్యకర్తల లాగా భావిస్తున్నారని టి.డి.పి. రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు త్రి నెలకు ఆరు సచివాలయాలులో గడప గడప సంధర్శించండి దీనిపై తానే ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని తన స్వగృహంలో స్పందన కార్యక్రమంలో చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. అధికార యంత్రాంగాన్ని గత ప్రభుత్వాల్లో వికేంద్రీకరణ చేసి సేవలు అంధించాయని కాని జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సేవలు అంధించడంలో పూర్తిగా వైఫల్యయం చెందిందన్నారు. సి.యం.కలెక్టర్లు గడప గడపలో పాల్గొనాలని చెప్పిన మాటను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినికి పాముకాటు

**హొళగుంద,ఆగస్టు 24,ప్రభాతవార్త :**

హొళగుంద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్లాస్ రూంలోనే పాము వచి ్చ విద్యార్థినిని కాటువేయడంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం ఆదోనికి రెఫర్ చేశారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని సునైన్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని క్లాస్‌రూంలో కూర్చున్న సమయంలో ఆకస్మికంగా పాము కాటేసిందని తోటి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే విద్యార్థిని సునైన్ తనకు పాము కాటేసిందని ఉపాధ్యాయులకు తెలుపగా ఉపాధ్యాయులు క్లాస్‌రూంలోకి పాము ఎలావస్తుందని విద్యార్థినిని మందలించి నిర్లక్ష్యంగా వ్యవహరించారని విద్యార్థిని తల్లిదండ్రులు మండిపడ్డారు. అయితే ఆదోని ఆసుపత్రిలో విద్యార్థిని కోలుకుంటుండడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## మిడుతూరు పోలీసు స్టేషన్‌ను సంధర్శించిన ఎస్పీ



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

**మిడుతూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త:** మిడుతూరు పోలీసు స్టేషన్‌ను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సంధర్శించారు. బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ.మారుతిశంకర్ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ ఎస్సైని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ తగాదాల సమస్యపై అలసత్వం చేయకండని ఆయన తెలిపారు. పోలీసు క్వాటర్స్‌ను పరిశీలించి నిరూపయోగంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సి.ఐ.సుధాకర్‌రెడ్డి, ఎస్సై మారుతిశంకర్, ఎఎస్సై సుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గడప-గడపలో ఎంఎల్‌ఏకు విశేష ప్రజాదరణ

### - రెండోరోజు కొనసాగిన గడప-గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్‌ఏ

**కోసిగి, ఆగస్టు 24,ప్రభాతవార్త:**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థ పటిష్టతపై గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డిని సాదరంగా ఆహ్వానిసూ ్త వారికందిన సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రజలు ఎంఎల్ఏకు బ్రహ్మరథం పట్టారు.బుధవారం మండల పరిధిలోని నేలకోసిగి గ్రామ పంచాయతీలో మండల ఇంఛార్జ్ మురళిమోహన్‌రెడ్డితో కలిసి ఆయన ఇంటింటికీ కలియదిరిగారు.నూతనంగా ఏర్పాటైన నేలకోసిగి గ్రామ పంచాయతీ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ,గ్రామ నాయకులు పశువుల లక్ష్మణ్ణలు ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు.చిన్న గ్రామమైన నేలకోసిగి గ్రామాన్ని పంచాయతీగా గుర్తించి గ్రామాభివృద్ధికి దోహదపడుతున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి మండల ఇంఛార్జ్ మురళిమోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రతి గడపలో సంక్షేమ పథకాల వివరాలను అడుగుతూ ఎంఎల్ఏ ప్రజలతో కలిసి నడిచారు.అలాగేమంచినీటి ఎద్దడి నివారణకు జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.10 లక్షలతో చేపడుతున్న పథకానికి ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయాలను స oదర్శించి అధికారులు,వాలంటీర్ల పనితీరును స్థానిక నాయకులు,ప్రజలను అడిగి తెలుసుకుంటూ విధి .నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశ ఈరన్న,సింగిల్‌విండో అధ్యక్షులు మహంతేష్‌స్వామి,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఇంఛార్జ్ ఎంఈఓ మొయినుద్దీన్,ఏఈలు మల్లికార్జునరెడ్డి,శేక్షావళి,ఏఓ రాజు,ఏపిఎ o సత్యమ్మ,ఏపిఓ జయరాం,నాయకులు బెట్టన్నగౌడ్, మాణిక్యరాజు,నాడుగేని నాగరాజు,జగదీష్‌స్వామి,కంట్రాక్ట ర్ బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న బిజెపి జనరల్ సెక్రటరీ



సి.టి రవికి మొమెంటో అందజేస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై బిజెపి జనరల్ సెక్రటరీ సి.టి రవి బుధవారం కుటుంబ సమేతంగా మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీరాఘవేంద్రస్వామిమొమెంటో,ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదిరులుఉన్నారు.

## అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

### - ప్రభుత్వం విద్యార్థుల కోసం రూ.కోట్ల ఖర్చు
### - వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి



భూమిపూజ చేస్తున్న సీతారామిరెడ్డి

**మాలపల్లి(మంత్రాలయం), ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో నూతన అదనపు గదుల నిర్మాణానికి వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు.ముందుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సీతారామిరెడ్డికి మేళతాళాలు,మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మూడు అదనపు గదుల నిర్మాణానికి సుమారు రూ.36 లక్షలు విడుదల చేసిందన్నారు. అదేవిధంగా నాడు-నేడు పనులకు గాను దాదాపు రూ.26 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.కాబట్టి అధికారులు ప్రతే ్యక శ్రద్ధ వహించి ఈ ప్రభుత్వ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మాంచాలని కోరారు.ప్రభుత్వం విధ్యార్థుల కోసం రూ.కోట్ల ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.గ్రామానికి ఎటువంటి నిధులు అవసరం ఉన్నా తమకు తెలియజేయాలని సూచించారు.అనంతరం నూతన రైతుభరోసా కేంద్ర నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,వైసిపి నాయకులు గురురాజారావు,సర్పంచ్ సీతారామిరెడ్డి,పిఆర్‌జెఈ నరసింహులు,ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ,లక్ష్మిరెడ్డి,విద్యాకమిటీ ఛైర్మెన్ గుండ్రాల ఈరన్న,ఉప సర్ప oచ్ బీరప్ప,సిద్దప్పలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందానికి విధ్యార్థి ఎంపిక



**మంత్రాలయం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని వైష్ణవి పాఠశాల విధ్యార్థి రాష్ట్రస్థాయి పరుగు పందానికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్‌రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు.వివారల మేరకు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.నరసింహులు గతంలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈ నెల 26న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు.రాష్రస్థాయి పోటీలకు ఎంపికైన విధ్యార్థిని పాఠశాల సిబ్బంది సన్మానించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆకాక్షించారు.

## పన్ను చెల్లించని వాహనాలపై కొరడా ఝులపించిన ఆర్టీఓ

### - ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు సీజ్.... రూ.1,2500 పన్ను విధింపు
### - ఒక లారీ సీజ్... ముగ్గురు మందుబాబులపై కేసు నమోదు

**ఆదోనిటౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త ;** పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి వాహనాలపై బుధవారం ఆర్టీఓ శివారెడ్డి కొరఢా ఝులిపించారు. డివిజన్ పరిధిలోని మంత్రాలయం పరిసర ప్రాంతాల్లో రవాణాశాఖ కమిషనర్ రాజబాబు ఐఏఎస్ ఆదేశాల మేరకు పన్ను కట్టని వాహనాలపై తనిఖీ చేశారు. ఈ మేరకు తనిఖీల్లో పన్ను కట్టకుండా తిరుగుతున్న ఒక ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెందిన ఏసీ బస్సును సీజ్ చేసి బస్సుపై రూ.1,2500 పన్ను విధించినట్లు ఆర్టీఓ తెలిపారు. అలాగే సంవత్సరం నుంచి పన్ను కట్టకుండా తిరుగుతున్న ట్రాక్టర్, పర్మిట్ లేకుండా తిరుగుతున్న ఒక లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న ముగ్గురు ద్విచక్ర వాహనచోదకులపై కేసు నమోదు చేసి, ఆ ముగ్గురిని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సీజ్ చేసిన వాహనాలను ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ఉంచినట్లు చెప్పారు. వాహన పన్ను చెల్లించిన బకాయిదారులందరికీ సమాచారం అందించామని, సెల్‌ఫోన్‌కు ఫోన్ చేసి బకాయిలు కట్టాలని తెలియజేసినట్లు చెప్పారు. ప్రతి వాహనదారులందరూ సకాలంలో పన్నులు చెల్లించాలని, తనిఖీలో పట్టుబడితే ఫెనాల్టీలకు గురికాకుండా సహకరించాలన్నారు. వాహన పన్ను కట్టకుండా తిరుగుతున్న వాహనాల్ని సీజ్ చేస్తే 200 శాతం వరకు ఫెనాల్టీ విధించడం జరుగుతుందని వాహనదారులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిసిరాదీప్తి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సీజ్ చేసిన ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెందిన ఏసీ బస్సు